10

# అహాబు

# నరకంలో జరిగిన పెండ్లి

*మూల వాక్యము: 1 రాజులు 16:29–22:40*

మనము నేడు అనుభవించే మానవ జీవితము ఏక కణంనుండి కోట్లకొలది సంవత్సరాల పరిణామంవలన వచ్చినట్లు పరిణామవాదులు చెప్పుతుంటారు. ఈలాటి పరిణామాన్ని వివేచనగల ఏ వ్యక్తిచేతనైన నమ్మబడదు. ఎందుకంటె నిస్సహాయమైన పదార్థం ఏక కణంనుండి ఏ సహాయం లేకుండనే మానవ జీవివరకు గంతులు వేసికొంటు వచ్చిందంటే అసాధ్యమని యథార్థమైన హేతువు నొక్కి చెప్పుతుంది. మానవుడు కట్టగలిగిన విశేషమైన కంప్యూటర్‌కంటె మానవ మెదడులో ఒంటరిగానున్న ఒక్క కణం ఎంతో ఎక్కువైన చిక్కైనదై వుంది. అద్భుతమైన దేవుని సహాయం కాకుండ – ఏక కణము వృద్ధినొంది మానవ జీవిగాను, ఆలోచించే, ప్రేమించే, కలలుగనే పూర్ణ మానవుడుగా ఎదిగిందంటే ఎవరు నమ్ముతారు? నమ్మే విధానంలో, పరిణామ సిద్ధాంతం లెబోరేటరీ పరిశోధనకు వెళ్లక ముందే విఫలమౌతుంది, ఆ లెబోరేటరీలో నిజమైన విజ్ఞాన శాస్త్రం పరీక్షించబడుతుంది.

నమ్మదగనిది అనేదానిలో పరిణామం మరియొక పరీక్షలో విఫలమౌతుంది. వివాహము గృహము అనేదానికి నిలువదగిన ఏ వివరణ దానికి లేదు. కుటుంబానికి ఆధారం ఇద్దరు కాని ఒకరు కాదు. వారు పురుషుడు స్త్రీ అనేవారు. వారిద్దరు ఒకరికి మరియొకరు వ్యత్యాసంగాను, అనుగుణ్యంగాను వుంటారు. ప్రేమ, సమర్పణ అనేవాటిచేత ఆకర్షితులై వారు కలిసి జీవిస్తారు. గృహము యొక్క ఉనికి పరిణామవాదుల కష్టాలను రెట్టింపుజేస్తుంది. స్త్రీ పురుషులనే యిద్దరు పరిణామము యొక్క పరిపక్వానికి ఒకేసారి చేరుకుంటారు, గృహము అనేదాన్ని స్థాపించటానికి వారు ఉద్దేశాన్ని పంచుకుంటారు అని కూడ అతడు వాదించవలసి ఉంటుంది. ఇరువురు ఒకేసారి పరిణామం చెందవలసిన అవసరత పరిణామ సిద్ధాంతాన్ని రెండంతలు ఊహాతీతంగా చేస్తుంది.

వాస్తవం ఏమంటే జీవితంలో బహు రమ్యమైనది క్రైస్తవ గృహం. మానవునికి, సమాజానికి అది దేవుని బహుమానం అని చెప్పకుంటే అది వివరింప వల్లపడదు. మనము బైబిలు తెరచినప్పుడు సమస్తము ఎలా ప్రారంభమయ్యాయో దేవుని యొక్క దైవ ప్రేరేపితమైన రికార్డు చూపుతూ దేవుడు గృహాన్ని సృష్టించినట్లు ఆదికాండములో మనకు చెప్పబడింది (ఆదికాండము 2; 3). అది పరిణామం చెందలేదు; అది

సృజించబడింది. జీవితాన్ని గూర్చి మనం ఎరిగినదంతా; దేవుని ఆరంభముల వర్ణనతో ఏకీభవిస్తుంది.

ఆదికాండం ప్రకారం, గృహమనేది దేవుని దయా కార్యంగా మనకు అనుగ్రహించ బడటం మాత్రమే గాక, మన ఆత్మ సంబంధమైన స్వభావము, మన నైతిక స్వాతంత్ర్యపు పరిధులలో ఉంది. అంటే, కుటుంబం కలిగియుండగల సామర్థ్యం మనకు యివ్వబడింది. అయితే మనము ఎవరిని వివాహం చేసికోవాలి ఎలాటి కుటుంబం కలిగుండాలి అనేదాన్ని ఎన్నిక చేసికోవాలి. దాని భావాలన్నిటితోను, ఆశ్చర్యపరచే వాటన్నిటితోను మనము కోరుకొనేవాటిమీద గృహము ఆధారపడి ఉంటుంది. భూమిపై పరలోకంగా ఉండేలా గృహాన్ని మనలో ప్రతి ఒక్కరు తీర్మానించుకోవచ్చు లేక భూమిపై గృహాన్ని నరకంగా చేసికోవచ్చు. అలా కోరుకోవటం మనమీదనే ఉంది.

ఆదర్శంగా కనుపించే వివాహాన్ని మనం కొన్నిసార్లు "ఆ వివాహం పరలోకమందు జరిగిందంటాం." అది మనం అనకపోయిన దానికి విరోధమైనది కూడ నిజమే. ప్రజలు చేసుకొనే తప్పుడు సరికాని ఎన్నికలనుబట్టి వివాహము ఆపదగా కూడ మారవచ్చు. అలాటి వివాహము నరకంగా చేయబడింది అని మనం అనవచ్చు. అంటే, వారిరువురు వివాహము చేసుకోవటానికి అపవాది ప్రభావితం చేసాడు. మరియు వివాహపు జంట యొక్క ప్రవర్తనను ప్రభావితం చేసాడు; ఆ వివాహము అపవాది యొక్క నమూనాను సాధిస్తుందే గాని, దేవునిది కాదు.

లేఖనాలలో ఈలాటి వివాహానికి ఒక ఉదాహరణ – తక్కినవాటన్నిటికి పైగా నిలిచి ఉండేది – అహాబు, యెజెబెలు వివాహము. అది ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుమారునికి తూరు రాజైన ఎత్బయలు కుమార్తెకును మధ్య జరిగిన రాజ వివాహము. అహాబు ఇశ్రాయేలు యొక్క ఎనిమిదవ రాజు. షోమ్రోనులో అతని ఇరవైరెండు సంవత్సరాల పాలన క్రీ.పూ. 874నుండి 853వరకు విస్తరించింది. అహాబు, యెజెబెలుల వివాహము ఇశ్రాయేలీయులలో మిగిలిపోయిన ఆత్మసంబంధమైన పరిస్థితులను గొప్పగా ప్రభావితం చేసింది. ఇది చేసినంతగా మరి ఏ యితర గృహమును యింత భక్తిహీనమైన ప్రభావాన్ని ఎన్నడు చూపియుండకపోవచ్చు.

అహాబు యెజెబెలులకును, ఇశ్రాయేలు దేశానికిని ఈ వివాహము ఎంత నాశనకరంగా పనిచేసిందో అనే కోణంనుండి ఈ వివాహాన్ని చూద్దాం.

## తప్పుడు హేతువుకొరకు తలంచబడింది

పాత నిబంధన కాలంలో, దేశముల మధ్య మంచి సంబంధాలు సమాధానమును కలిగించు పద్ధతిగా రాజులచే కొన్నిసార్లు వివాహము ఉపయోగించబడింది. ఒక రాజ కుమార్తె మరొక రాజుకు భార్యగా యివ్వబడిందంటే ఆ రెండు దేశాల మధ్య అంగీకార సూచనగాను, వారు కలిసి పనిచేయ ప్రయత్నించేదిగాను వుంటుంది. లేఖనాల్లో అది బహిరంగంగా చెప్పబడకపోయినా అహాబు యెజెబెలుల వివాహము ఒమ్రీ, ఎత్బయలు మధ్య సంబంధాలకు ముద్రగా నిలిచిపోయింది. ఇశ్రాయేలు, తూరు దేశాలను అది

ఏకంగా బంధించినట్టయింది. రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధమైన ఒప్పందాలు శాంతియుతమైన సంబంధాలను ఈలాటి చర్య గట్టిపరచియుండవచ్చు, అయితే ఈ విధంగా వివాహాన్ని ఉపయోగించటం దేశము యొక్క హోదాను, విలువను తగ్గిస్తుంది, ఇది కేవలం బేరమాడే రూపానికి దించుతుందని చెప్పనక్కరలేదు. రమ్యమైన రెండు జీవితాలు జతచేయబడే - దేవుని విధానమైన వివాహాన్ని తీసి - ఎవరికనుకూలమైన విధానంలో వారు పొందే “సాధనంగా” ఉపయోగించబడింది. వివాహంలో ప్రవేశించే యిరువురి సంతోషం నిమిత్తం దేవుడు దాన్ని ఉద్దేశించాడు. వ్యక్తులకుగాని, దేశాలకుగాని ఆర్థిక లాభదాయకంగా గాని వర్తక బాంధవ్యాలకుగాని కాదు.

వివాహం కొరకైన ప్రాథమిక ఉద్దేశాలు రెండింటిగా కుదించవచ్చు: సహ జీవనం మరియు కుటుంబాన్ని స్థాపించటం. వివాహాన్ని సృష్టించిన దైవికమైన రికార్డులో ఈ ఉద్దేశాలను మనం గ్రహించవచ్చు (వివేచించవచ్చు):

> అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను (ఆదికాండము 2:20).
>
> అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదామునుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొని వచ్చెను. అప్పుడు ఆదాము యిట్లనెను - “నా యెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడును” (ఆదికాండము 2:21-23).
>
> కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు (ఆదికాండము 2:24).
>
> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా “- మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను” (ఆదికాండము 1:27, 28).

వివాహము కొరకు దైవికమైన ఈ నమూన మార్చబడకూడదు లేదా వివాహంలో ప్రవేశించే యిరువురికి హాని కలిగేలా మల్చకూడదు. దైవికమైన నమూనాను మార్చటం వలన యితరులపై వివాహం యొక్క ప్రభావం హాని కలిగించేదిగా వుంటుంది. వివాహ బంధంలో ప్రవేశించేవారెవరైనా డబ్బు, స్థితి, అంతస్థు లేక మరి యే యితర అయోగ్యమైన ఉద్దేశాలకొరకు ప్రవేశించకూడదు - అలా చేసినట్లయితే వివాహము కొరకైన దేవుని సంకల్పాన్ని చెరిపినవారైయుంటారు. వివాహమనేది అత్యంత సన్నిహితమైనదియు, చెడకుండ ఉంచునదియునైన బంధమైయున్నది.

బైబిలు వివాహము సమాజానికి పునాదియైయున్నది. ఆ రాళ్లు (ఇటుకల) మీద జనులు నడుస్తూ వారి జీవితాలను కట్టుకొంటు ఉంటారు. వివాహాన్ని తొలగించితే

సమాజము ముక్కలుగా విడిపోతుంది. వివాహాన్ని వక్రంగా త్రిప్పితే అన్ని కష్టాలు, ఇబ్బందులు మానవ జాతిని పాడుచేస్తాయి.

అహాబు, యెజెబెలుల వివాహము తప్పు మార్గంలో, తప్పు ఉద్దేశంతో ప్రారంభించ బడింది. ఇది వారి వివాహన్ని బాధించింది, అయితే వారి వివాహం విచారకరంగా మారింది అనేది తప్ప మరే వివరాలు బైబిలు యివ్వలేదు. వారు కలిసి ఉండటములోని వారి తప్పు ఉద్దేశం వివాహమును తప్పు దారి పట్టించింది; ఏ వివాహమైన కుటిల ఉద్దేశంతో జరిగినయెడల అది విపత్తులోనికి నడుస్తుంది.

## తప్పు సంబంధంచే కట్టుబాటులో ఉంచుట

వివాహంలో అహాబు, యెజెబెలులు ఒకరితో ఒకరికి కలిగిన బంధము శిథిలమయ్యేది గాను, చెడిపోయేదిగాను తేటైన స్వభావ లక్షణం కలిగుంది. ఆరంభంనుండి, దేవుడు భర్తను యింటికి యజమానునిగాను భార్యను యింటికి రాణిగాను ఉండునట్లు కోరుకున్నాడు (ఎఫెసీయులకు 5:23, 25; 1 తిమోతి 2:11-15). దేవుని ఏలుబడి క్రమం (లేక) ఆదేశము స్త్రీ పురుషుల సంతోషం కొరకును, వారి బిడ్డల క్షేమం కొరకును ఉద్దేశింపబడింది. వివాహము మనోహరమైనదిగా చేయుటకు భార్యభర్తల సంబంధము తగినట్టిదిగాను, పనిచేయునదిగాను అనుకోకుండానే జరుగదు. ఈ బాంధవ్యానికి అవసరమైనదాన్ని లేఖనములయందు గుర్తించి భార్యభర్తలు కోరుకొని దాన్ని నిర్వహించాలి (మెయిన్‌టైన్ చేయాలి).

ఒక కోణమునుండి అహాబు, సఫలీకృతుడగు రాజుగా తలంచబడ్డాడు. ఒక విషయానికి, దక్షిణ రాజ్యంతో సమాధానకరమైన సంబంధాలను స్థాపించుకున్నాడు. ఉత్తముడైన దక్షిణ రాజగు యెహోషాపాతుతో వియ్యమందాడు. అతడు అహాబుకు సహాయపడినందున దేశానికి మంచి ఫలితాలు వచ్చాయి. రెండవది, దేశాన్ని సంబంధాలతో పెంచి ఆర్థికంగా ముందుకు నడిపించినట్టు అహాబు లేఖనాల్లో సమర్థుడైన ఏలికగా చిత్రించబడ్డాడు. అతడు కళాభరితంగా చిత్రించబడిన రాజనగరును, అతడు నిర్మించిన పట్టణాలను దిట్టపరచినవాటిని, ఏ దండయాత్రనుండైన కాపాడే విధానాన్ని అతడు సిద్ధపరచి వెళ్లాడు.

> అహాబు చేసిన యితర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానంతటిని గూర్చియు, అతడు కట్టించిన దంతపు ఇంటిని గూర్చియు, అతడు కట్టించిన పట్టణములను గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది (22:39)?

పైగా, అహాబు బలమైన సూక్ష్మబుద్ధిగల సైనికుడైయుండి సైన్యాన్ని ఫలభరితంగా నడిపించువాడైయున్నాడు. యెహోవా "ప్రవక్త" యొక్క ప్రవచనాలకు అనుగుణ్యంగా అతడు రెండుమార్లు అర్మేనీయులను ఓడించాడు (20:1-34).

ఈ మంచి సంగతులు ఉన్నప్పటికి అహాబు తన యింటి నాయకుడుగా మూడు గొప్ప లోపాలు కలిగియున్నాడు. మొదటిది, అతడు తన యింటిలో నాయకుడు కాదు.

అతడు ఒక వెన్నెముక లేని భర్త. ఒకడు ఒక మనిషిని యిలా అడిగాడు, "నీవు భార్యచే నడిపింపబడేవాడవా?" "ఒక్క నిమిషం ఆగు నేను భార్యను అడిగి చూస్తాను" అని అతడు బదులిచ్చాడు. ఆ భర్త అహాబును సూచిస్తాడు. అతడు దాన్ని ఎన్నడూ అంగీకరించడు. కళ్లెము గుఱ్ఱాన్ని అదుపులో వుంచినట్లు యెజెబెలు అతనిమీద పెత్తనం చేసిందనేది సత్యము. అహాబు దుష్టుడు అయిన దానికంటె బలహీనుడైయున్నాడు. యెజెబెలు అతనిని దుర్మార్గపు ఉద్దేశాలలో, సంకల్పాలలో నడిపించేలా అతడు అనుమతించాడు. తాను దుష్ట కార్యములు చేయుటకు అపవాది యొక్క సానపెట్టుకొను రాతిమీద అతడు తన ఆయుధాన్ని నూరుకొన్నాడు అనే అలంకారాన్ని R. G. Lee యెజెబెలుకు ఉపయోగించాడు. ఆమె తన భర్తను, దేశాన్ని నడిపించింది. తాను దేనియందు భక్తి కలిగియుందో ఆ బయలు దేవత ఆరాధనను ఇశ్రాయేలు అంతటిలో స్థాపించింది (21:25).

రెండవ లోపము, అహాబు స్వార్థపరుడు. స్వార్థపరుడైన మనిషి ఎంత దుష్టత్వానికి దిగగలడో దానికి అతడు ఉదాహరణయై ఉన్నాడు. అతని స్వార్థపరత్వానికి నాబోతు పట్లను, అతని ద్రాక్షాతోట పట్లను అహాబు కనుపరచిన స్వభావము ఉదాహరణయైయుంది (21:1–16). నాబోతు యొక్క ద్రాక్షా తోటను అతడు కోరాడు. అది అతని రాజ నగరు ప్రక్కనుంది. అది పూలమొక్కల తోటకొరకు కావలెనట. అతని కోర్కె ఆశగా మారిపోయింది. అతని మనస్సులో అది నిలిచిపోయింది. అది అతన్ని వశపర్చుకొంది. ఆ ద్రాక్షాతోటను పొందటానికి న్యాయమైన ప్రయత్నాలు విఫలము కాగా, అతడు తన రాజ నగరుకు వెళ్లి పాడైన ఒక పిల్లవానివలె మూతి ముడుచుకొని పడుకొన్నాడు. అతడు ఎంత ఆశా భగ్నుడయ్యాడో యెజెబెలు వింది, అతని దగ్గరకు వచ్చి యిలా అంది, "దాన్ని నీ కొరకు నేను తెస్తాను. ఆ విషయాన్ని నాకు వదలిపెట్టు."

ఆ ద్రాక్షా తోటను పొందటానికి నాబోతుకు వర్తమానము పంపి రాజకీయ హత్య చేసింది. ఆమె ఏమి చేయబోతుందో అహాబుకు తెలుసు కాని ద్రాక్షా తోటకొరకు దయ్యపు ఆశచేత అతడు ఊరకుండి ఆ ప్రయత్నంలో ఆమెను ఆపలేదు. అహాబు హత్యలు చేయలేదు. అతని చేతుల మీద రక్తము లేదు కాని అతడు యెజెబెలు సంకల్పంతో జోక్యం పుచ్చుకోలేదు. హత్యలు జరిగాయి, ఆ ద్రాక్షా తోట తనదైయింది అని వర్తమానము వచ్చినప్పుడు అతడు వెంటనే దాన్ని స్వాధీనం చేసుకున్నాడు. తపాల మనిషిచే ఒక బహుమతి అందించబడుతుంది అన్న సంగతి వినగానే తపాలా దగ్గరకు ఒక బాలుడు పరుగెత్తినట్లు అహాబు నాబోతు ద్రాక్షా తోటకు వెళ్లాడు. స్వార్థపరమైన తన పేరాశను సంతుష్టిపరచుకోడానికి నాబోతును అతని కుమారులను చంపవలసి వచ్చింది అనే సంగతి అతనికి పట్టింపుగా లేదు. అహాబుకు ఆశ్చర్యం కలిగించేలా ఏలీయా ఆ ద్రాక్షా తోటవద్ద అతని కలిసికొని అతనిపై రాబోయే దేవుని తీర్పును ప్రకటించాడు. ఏలీయా మాటలు విని రాజు వణికిపోయాడు:

> "యెహోవా సెలవిచ్చునదేమనగా, '... ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకునని అతనితో చెప్పెను' " (21:19).

> “మరియు యెజెబెలునుగూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా, ‘యెజ్రెయేలు ప్రాకారమునొద్ద కుక్కలు యెజెబెలును తినివేయును’ ” (21:23).

ఆ ప్రకటన హీనంగా చెప్పాలంటే అహాబు దృష్టిని ఆకర్షించింది. గోనెపట్ట కట్టుకొని విలాపంతో అతడు దానికి బదులిచ్చాడు (21:27). అందుకు దేవుడు యిలా అన్నాడు, “ఆ అపాయము అతని కాలమునందు సంభవింపకుండ ఆపి, అతని కుమారుని కాలమునందు అతని కుటుంబికులమీదికి నేను దాని రప్పించెదను” (21:29). దేవుడు తీర్పునంతటిని ఎత్తివేయలేదు కాని దానిలో ఆయన కొంత భాగాన్ని ఎత్తివేశాడు (22:37, 38).

అహాబు యొక్క మరియొక బలహీనత యెహోవా ఆరాధన విషయంలో అటు యిటు కొట్టబడుట. *విభాగింపబడిన ఆత్మసంబంధమైన వ్యక్తిత్వం అతనికుంది.* నిజ దేవుని ఆరాధించుట అతడు ఎన్నడు విడచిపెట్టలేదు, కాని బయలు దేవతను కూడ అతడు ఆరాధించ కోరుకున్నాడు. విగ్రహ సంబంధమైన తన మతానికి ఉన్నత స్థలాలు కట్టించమన్న యెజెబెలు యొక్క ఒత్తిడికి అతడు లోనైయ్యాడు. కీడు చేయుటకు అహాబు “తన్నుతాను అమ్ముకొన్నట్టు” లేఖనాలున్నాయ్. అంటే, దుష్టత్వానికి అతడు సంపూర్ణంగా అప్పగించుకొన్నాడు:

> తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణచేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్నుతాను అమ్ముకొనిన అహాబువంటివాడు ఎవ్వడును లేడు. ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన అమోరీయుల ఆచార రీతిగా విగ్రహములను పెట్టుకొని అతడు బహు హేయముగా ప్రవర్తించెను (21:25, 26).

ఇప్పుడు, ఈ బలహీనతలన్నింటిని ఏకముగా కలిపి వీటినుండి ఏమొస్తుందో చూద్దాం. ఈ మిశ్రమం యెహోవా ఆరాధనను లయపరచాలని తీర్మానించుకొని తన హృదయాన్ని నరకంచే చిచ్చుపెట్టబడిన దుష్ట స్త్రీచేత అతడు స్వాధీనపర్చబడ్డాడు. దాని ఫలితము ఇశ్రాయేలుకు నాశనముగా పరిణమించింది: అహాబు చెరుపబడ్డాడు; దయ్యపు సంబంధమైన తన మతముతో యెజెబెలు యిష్టా రాజ్యముగా చేసుకొంది. వాని గృహము దుష్టత్వానికి మురికి నీటిగుంటగా మారింది, మరియు దేశము ఆత్మసంబంధమైన అధోగతికి దిగజారిపోయింది.

అరవైయైదు సంవత్సరాలుగా ఒక అద్భుతమైన స్త్రీతో వివాహితుడైయున్న ఒక సహోదరునితో యిటీవల నేను మాట్లాడ తటస్థించింది. వార్షికోత్సవానికి హాజరు కమ్మని వారు నన్ను ఆహ్వానించారు. అభినందనను వ్యక్తపరచిన తరువాత, “నీ వివాహము యొక్క విజయాన్ని దేనికి ఆరోపిస్తారు?” అని నేనడిగాను. అతడు చిరునవ్వు వేసి ఈ కథ చెప్పాడు: “మేము పెండ్లి చేసుకొన్నప్పుడు చిన్న నిర్ణయాలన్ని ఆమె చేసుకొంటాది, పెద్ద నిర్ణయాలన్ని నేను చేస్తాను అని తీర్మానించుకున్నాం. ఇప్పటికి మా పెండ్లి అయ్యి అరవైయైదు సంవత్సరాలు. ఇంతవరకు ఏ పెద్ద నిర్ణయాన్ని మేము ఎదుర్కోలేదు!” అని ఆయన కేవలము నాతో జోక్ చేసాడు, దాన్నిగూర్చి మేమిద్దరం నవ్వాం; అయితే ఆ కథకు తీక్షణమైన భాగముంది. భార్యగాని లేక తల్లిగాని యింటి నిర్ణయాలన్నిటిని

తీసికోనిమ్ము, ఆ యిల్లు దేవుడు సంకల్పించిన యిల్లుగా ఉండదు. అది పతనమౌతుంది. ఎందుకంటే, అట్టి యింటికి నిజమైన భర్త, తండ్రీ, లేక శిరస్సు లేడు. దీనికి విషాదకరమైన ఉదాహరణ అహాబు, యెజెబెలులే. మనకు చూడని కళ్లు, గ్రహించని హృదయాలుంటే వారినుండి మనం పాఠం నేర్చుకొంటాం.

గృహము యొక్క రమ్యతకు, విజయానికి భార్యభర్తలకు దేవుడు దైవికమైన బాధ్యతలనిచ్చాడు. ఆయన నమూనాలను విసర్జించి మరియు విరుగగొట్టి ఏ కారణము చేతనైన గృహము పిచ్చిదానివలె పరుగిడజేస్తే ప్రేమకు సమాధానం కొరకైన పునాది రాయి నశింపజేయబడుతుంది. దేశానికి కూడ అదే గతి పడుతుంది.

## తప్పు మతంచే చెరుపబడుట

అహాబు, యెజెబెలుల వివాహము నరకంలో చేయబడిందంటానికి మూడవ కారణం ఏమంటే తప్పు మతాన్ని, బయలు దేవతారాధనను అనుసరించబూనింది. దేవునికి ఒకే మతముంది, దాన్ని ఏ రూపంగా నిరాకరించినా అది అవిధేయతయు, భ్రష్టత్వమునై ఉంటుంది. బయలుదేవతారాధనను అంగీకరించటం అబద్ధాలను అంగీకరించటమే.

యెజెబెలు యొక్క శీలం ఒకే విధంగాను మానవుని దుష్టత్వంతో కూడినదైయుంది. అహాబైతే త్రిప్పివేయబడని అప్పంవంటివాడు, అతడు ఒక ప్రక్కనే ఉడికాడు. యెహోవా యొక్క ఆరాధనను అతడు వదలుకొన్నవాడు కాడు, అది అతడు తన పిల్లలకిచ్చిన పేర్లలో ప్రదర్శించబడుతుంది: యెహోరాము ("యెహోవా హెచ్చింపబడ్డాడు"), అహజ్యా ("యెహోవా బలవంతుడు"). ఓబద్యా అనే పేరుగల సేవకుని అతడు పెట్టుకున్నాడు. ఓబద్యా యెహోవాయందు భక్తిగల విశ్వాసి. ఈ విధంగా అహాబు, పేరులోను, చెప్పుకొనుట లోను యెహోవాను ఆరాధించువాడైయున్నాడు. అతని పాపము బయలుకొరకు యెహోవాను విసర్జించటం కాదు, కాని వారిద్దరిని అతడు సేవింప ప్రయత్నించాడు (18:21). యెజెబెలు బైబిలులోను బహు దుష్ట స్త్రీయై ఉన్నట్టు కనుపిస్తుంది. దుష్టత్వపు పోటీలో రెండవ స్థానమువారు సమీపంగా లేకుండానే తాను జీవించియుండేది. తన దేవతను ఇశ్రాయేలులో పరిచయం చేయటం మాత్రమే గాక తన దేవత ఇశ్రాయేలులో అధికంగా ఉండాలని యెహోవా యొక్క ఆరాధనను తీసివేసి దాని స్థలములో బయలును నిలపాలని ఆమే కోరింది. హృదయంలోను, ఆత్మలోను చెడినదై దేవుని ప్రవక్తలను ఆమె చంపజూచింది (19:2). యెజెబెలు పెత్తనం చేసింది, తల దూర్చునదైయుంది, అహాబు బలహీనమైన చిత్తముగలవాడై, ధైర్యమును లేనివాడై ఉన్నందున యెజెబెలుతో చేయబడిన వివాహముచేత వాని తలరాత నిర్ణయించబడింది.

యెజెబెలు అహాబును పెండ్లి చేసికొన్నప్పుడు, నాలుగువందల యాభైమంది బయలు ప్రవక్తలను ఇశ్రాయేలులోనికి తెచ్చింది. ఆమె విగ్రహారాధనకు సంబంధించిన మిషనరీ, భక్తిగలదియు, యథార్థత గలదియునైయుంది. యరోబాము యొక్క ముందటి భ్రష్టత్వమును దానులోను, బేతేలులోను విగ్రహాలు నిలిపి బంగారు దూడలను అధికార పూర్వకమైనవిగా ఎంచడం చాలినంత ఘోరమైనది; అయితే ఈ బయలు పూజను ప్రవేశపెట్టడం

అంతకంటెను చెడ్డదైయుంది. ఇది ఏక దేవుని వాదాన్ని తొలగించి బహు దేవతా ఆరాధనను ప్రోత్సహించడమైయుంది. దీనికితోడు స్థాయిని తగ్గించడం, హీన స్థితికి దిగజారటం, కామ కలాపాలను ఆచరించటం, మత సంబంధమైన వేశ్యావృత్తిని జరిగించడమైయుంది. ఇశ్రాయేలు చరిత్రలో యెజెబెలు ఇశ్రాయేలులోనికి రావటం కీలకమైన సంగతియైయుంది. తాను అనుమతింపబడిన ప్రభావమువలన అంతకు ముందు ఎన్నడు లేనంత చీకటి రాత్రులలో ఇశ్రాయేలు దూకునట్లు ఆమె ఉనికి చేసింది.

అహాబు యెహోవాయందు విశ్వాసియైయున్నా, యెజెబెలు యొక్క కోర్కెలకు లోనైనవాడయ్యాడు. విగ్రహారాధన మతమనే కఠినమైన కొరడాను ఇశ్రాయేలుమీద ఆడించింది. ఈ మేరకు ఇశ్రాయేలు దాన్ని అనుభవించింది. నరకంలో జరిగిన వివాహము యొక్క పరిణామం దేశానికింత ముప్పు తెచ్చిందని చెప్పవచ్చు.

క్రైస్తవుడు క్రైస్తవరాలిని వివాహం చేసికోవాలనే సత్యం లేఖనాల్లో గుప్తమైయుంది. క్రైస్తవ జీవితము వారి గృహము యొక్క విధానమైయుండాలి. యెహోవా ఆరాధన అనేది జీవితానికి సంబంధించిన అల్పమైన కోరిక కాదు; అది సంతోషానికిని, విశ్వాస్యతకును కీలకమైన కేంద్రమైయున్నది. యెహోవాను యథార్థంగా ఆరాధించుటను త్యాగము చేసిన లేక అలక్ష్యము చేసిన ఏ వివాహమైన దేవుని దీవెనను విడిచిందై ఆ గృహములో శాశ్వతమైన అతిథి గదిని అపవాదికి యిచ్చినదైయుంటుంది.

ప్రతి యౌవన వ్యక్తి తప్పుగా చేయబడిన వివాహమునకు విరోధంగా భద్రత కలిగి ఉండాలి. గృహములో దేవునికి ప్రథమ స్థానముండేలా అంగీకరించే భక్తిగల క్రైస్తవ రాలిని/క్రైస్తవుని మాత్రమే వివాహము చేసికోవాలని జీవితంలో పెందలకడనే తీర్మానించుకోవాలి. దేవునికి నమ్మకమైన సేవ చేసే స్త్రీని తప్ప మరెవరిని వివాహము చేసికోకూడదని అహాబు ఆలోచించవలసియుండేది. యెజెబెలువంటి స్త్రీతో వివాహము జరగటం అహాబుకు ఎన్నడూ మనస్సులో ప్రవేశించకుండ ఉండాల్సింది.

## ముగింపు

అప్పుడు, నరకంలో చేయబడిన వివాహం యిక్కడ ఉంది. అది నీకు వణుకు పుట్టించడం లేదా? తప్పు హేతువుకొరకు భావించి, తప్పు బాంధవ్యంచేత వశపరచు కొనబడి, తప్పు మతంచే చెరుపబడిన ఈ వివాహము ఇశ్రాయేలును కఠికవాని యింటికి నడిపించింది. ఈ రాజు రాణీల ద్వారా అపవాది తన మార్గాన్ని సాధించుకున్నాడు.

ఈ వివాహము ఇశ్రాయేలును దాదాపుగా నాశనమైన శిథిలాలలోనికి నడిపించడం మాత్రమే గాక అహాబు మరణాన్ని అది తెచ్చింది. చెడ్డ వివాహము నిన్ను చంపగలదు. ఇది అహాబును చంపింది. యెజెబెలు యొక్క దుష్టత్వాన్ని బట్టి అహాబు మరణము యెహోవా యొద్దనుండి తీర్పుగా వచ్చింది (22:1-22). అహాబు, యెహోషాపాతులు రామోత్గిలాదును తిరిగి తీసికొనుటకు కలిసి ఏకమయ్యారు. అది సిరియనులచే స్వాధీనపర్చుకోబడింది. "యెహోవా యొద్ద మొదట విచారణ చేయుమని" యెహోషాపాతు చెప్పాడు (22:5). అహాబు నాలుగువందల మంది తప్పుడు ప్రవక్తలను తెచ్చాడు.

"యెహోవా దానిని రాజైన నీ చేతికి అప్పగించును గనుక పొండి" అని వారందరు చెప్పారు (22:6). వారిలో సిద్కియా అనునొకడు యినుప కొమ్ములను చేయించుకొని వాటిని తలకు పెట్టుకొని సిరియనులను ఈలాగు పొడిచెదరని వారికి ప్రకటించాడు (2 దినవృత్తాంతములు 18:10, 11). "మంచి బుద్ధితో యెహోషాపాతు విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇక్కడ లేడా అని అడిగెను" (22:7). యెహోవా ఏది చెప్పమంటే అది మాత్రమే పలికే ప్రవక్తయైన మీకాయా ఉన్నాడు. అతని పిలువబోయిన సేవకుడు అబద్ధ ప్రవక్తల దారినే పొమ్మని కోరాడు. వారందరు ఏకంగా మాట్లాడుతున్నారు. "యెహోవా ఏమి చెప్పుతాడో దానినే నేను చెప్పుదును" అన్నట్టు మీకాయా బదులిచ్చాడు (22:14).

మొదటిగా అతడు అబద్ధ ప్రవక్తలను హేళన చేసాడు, "యెహోవా దానిని రాజవైన నీ చేతికి అప్పగించును గనుక నీవు దానిమీదికి పోయి జయమొందుదువని" రాజుతో వ్యంగ్యంగా అన్నాడు. అటు పిమ్మట సత్యాన్ని యిలా చెప్పాడు:

> అతడు–ఇశ్రాయేలీయులందరును కాపరిలేని గొఱ్ఱెలవలెనే కొండలమీద చెదరియుండుట నేను చూచితిని వారికి యజమానుడు లేడు; ఎవరి యింటికి వారు సమాధానముగా వెళ్లవలసినదని యెహోవా సెలవిచ్చెను అని చెప్పెను (22:17).

ఆ యుద్ధాన్ని గూర్చి తనకు కలిగిన దర్శనాన్ని మీకాయా చెప్పుతున్నాడు. యెహోవా యెదుటికి ఆత్మ వచ్చినట్టు అతడు చెప్పాడు. యుద్ధానికి పోయేలా అహాబును ఎవడు ఆకర్షిస్తాడు అని యెహోవా అడిగాడట. తన ప్రవక్తలందరిలో అబద్ధమాడు ఆత్మగా ఉందునని చెప్పగా "ఆయన – నీవు అతని ప్రేరేపించి జయము నొందుదువు; పోయి ఆ ప్రకారము చేయుమని అతనికి సెలవిచ్చెను" (22:22). అట్టి ప్రవచనముచే అవమాన పర్చబడి సిద్కియా, మీకాయాను చెంపమీద కొట్టెను. రాబోవు ఫలితాన్ని వేచియుండి చూడుము. అప్పుడు నీవు సత్యమును గ్రహించెదవు అని మీకాయా చెప్పాడు. వెంటనే మీకాయా చెరసాలకు కొనిపోబడ్డాడు. రాజు యుద్ధము ముగించుకొని తిరిగి వచ్చేవరకు మీకాయాకు చాలిచాలని అన్నపానములు యివ్వవలసిందిగా రాజు ఆజ్ఞాపించాడు (22:26, 27).

అహాబు మీకాయా ప్రవచనముచే ఇబ్బంది పెట్టబడినవాడై, యుద్ధమునకు మారువేషంలో వెళ్లాడు. యుద్ధారంభమందు, తన ముప్పై యిద్దరు మనుషులు అహాబునే తరుముడని సిరియా రాజు ఆజ్ఞాపించాడు. వారు యెహోషాపాతును అహాబు అనుకొని అతని చంపబోయారు. ఒక సైనికుడు "గురి చూడకయే" తన బాణాన్ని ఎక్కుపెట్టి కొట్టాడు. అతడు "పేరు చెప్పబడని, గురి చూడని విలుకాడు." దైవాదీనముచే నడిపింపబడి, అతని అంబు గాలిలో గుండ దూసుకొనిపోయి నేరుగా అది అహాబునే కొట్టింది. ఆ గాయంచే అతడు సాయంత్రానికి చచ్చిపోయాడు. దేవుని తీర్పు నెరవేర్చబడింది. రథములోనుండి అతని రక్తము కడిగివేయబడక మునుపు, కుక్కలు వచ్చి దాన్ని నాకాయి.

ఇది సరిగ్గా ఏలీయా సూచించినట్లే జరిగింది. అహాబు మరణము మరియు తీర్పు మనము చూస్తుండగా దానికి కారణమేమో వెంటనే ఆలోచిస్తాము: నరకములో చేయబడిన ఒక వివాహము.

దేవుడు మనకు వివాహాన్ని ప్రసాదించాడు, అయితే ఆయన దానిని నైతిక స్వేచ్ఛాచిత్తము యొక్క కొలపరిమాణాల్లో ఉంచాడు. గనుక, అహాబు చేసినట్టు నీవొక బుద్ధిహీనమైన భార్యను చేసికొంటే ఆమెచే నీవు నాశనము చేయబడవచ్చు, పరలోకపు జ్ఞానమును నీవు వినియోగించుకొని, ఉత్తమమైన క్రైస్తవ భార్యను ఎన్నుకొని భూమిమీద పరలోకము వంటి సుఖాన్ని అనుభవించవచ్చు, అందులో ప్రేమకు నివాసము, పరలోకము కొరకు జీవించుటకు రమ్యమైన ప్రోత్సాహము, రాబోవు లోకానికి సిద్ధపాటు కలిగి ఉండవచ్చు.

**నేర్చుకోవలసిన పాఠము:**
**వివాహాలు పరలోకంలో చేయబడాలే కాని**
**నరకంలో కాదు.**